క్లుప్తంగా

మరణించిన వారి పేర్లు తొలగించాలి

దుగ్గొండి: మరణించినవారి పేర్లను ఓటరు జాబితాలో గుర్తించి తొలగించాలని నర్సంపేట ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాలపై బీఎల్ఓలకు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బూతుల వారీగా ఓటరు జాబితాల్లో మార్పులు, చేర్పులు, రెండు సార్లు నమోదు అయిన వారు, వేర్వేరు బూతులలో పేర్లు కలిగిన వారు, చనిపోయినవారి పేర్లను జాబితా గుర్తించి తొలగించాలన్నారు. తహసీల్దార్ సంపత్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ హుస్సేన్, ఆర్ఐ ఆనందకుమార్ పాల్గొన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట: ఎండలు మండిపడుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చడానికి మండలంలోని పాపయ్యపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. ఎంపీడీఓ భారతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాటసారులు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పరి లక్ష్మీ, ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, సిబ్బంది అబ్బదాసి అశోక్, యాకయ్యలు ఉన్నారు.

తహసీల్దార్ ఎదుట మహిళ బైండోవర్

నల్లబెల్లి: మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీదేవి గుడుంబా తయారు చేస్తుండగా అదుపులోకి తీసుకుని స్థానిక తహసీల్దార్ దూలం మంజుల ఎదుట గురువారం హాజరుపరిచినట్లు ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది వాజీదాలీ ఉన్నాడు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

వరంగల్(పర్వతగిరి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ బండి సంతోష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని రావూరు గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నవ్యకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గట్టికొప్పుల రాజు, లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అమ్మిలాలు, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జూనియర్ లైన్‌మెన్లకు ఉత్తమ అవార్డులు



రాయపర్తి : మొబైల్ ద్వారా కరెంటు బిల్లుల చెల్లింపులపై విస్తృత అవగాహన కల్పించిన జూనియర్ లైన్‌మెన్లు దయాకర్, పురుషోత్తంలకు విద్యుత్ శాఖ వరంగల్ డీఈ భిక్షపతి గురువారం ఉత్తమ అవార్డులను అందజేసి అభినందించారు. వర్ధన్నపేట సబ్ డివిజన్ పరిధిలో వీరిద్దరు కలిసి మొబైల్ ద్వారా ఒకే రోజు 484 డెమోస్టిక్ సర్వీస్ ఆన్లైన్ విధానం ప్రక్రియ పూర్తి చేయడంతో అవార్డులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రశాంత్, నిఖిల్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేనిది

నర్సంపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేసిన కృషి మరువలేనిదని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు అడుప నర్సింగరావు అన్నారు. ఈ మేరకు చంద్రబాబునాయుడు 73వ జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. సూర్యప్రకాశ్‌రావు, వీరారెడ్డి, జంపయ్య, ఎండీ.జాన్నియ, సురేష్, వెంకటనారాయణ, రాజు, స్వామి పాల్గొన్నారు.

పథకాలపై వివరించాలి

వర్ధన్నపేట: ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో భిక్షపతి మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, కుమారస్వామి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

వర్ధన్నపేట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు వర్ధన్నపేట ఎస్సై రామారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గురువారం వర్ధన్నపేటలోని సంగెపు వాగు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. ట్రాక్టర్‌లో ఇసుక లోడ్ చేసి వెళ్తుండగా పట్టుకుని స్టేషన్‌కు తరలించారు

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని మాధన్నపేట రోడ్డులో రూ.కోటి నిధులతో ముస్లింల కోసం కమ్యూనిటీ భవన(షాదీ ఖానా) నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం రంజాన్, ఇఫ్తార్ విందును ఈ షాదీఖానాలోనే ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తున్నామన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నర్సంపేట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం ఇస్తున్న ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

రాయపర్తి : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని అలంగిరి మజీదులో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన దుస్తులను పలు గ్రామాలకు చెందిన 65 మందికి పండుగ సామగ్రిని ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై బండారి రాజు, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అంజద్ ఖాన్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి మహ్మద్ ఉమర్, సలహాదారులు అబ్దుల్ రహీమ్, నయీమ్, అలీ షరీఫ్, ఫిరోజ్, ఫయాజ్, అస్గర్, అక్బర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

వరంగల్(పర్వతగిరి): రాష్ట్రంలో పేద, ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈ మేరకు పర్వతగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే సర్వమత సమానత్వం

సంగెం: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక రాష్ట్రంలో సర్వ మతాలకు సమానత్వం కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని ఎంపీపీ కళావతి అన్నారు. గురువారం సంగెంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు, రంజాన్ కానుకలను అందజేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందు, ముస్లిం మత సామరస్యానికి ప్రతీక రంజాన్ దీక్షలు అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే మైనార్టీలకు అన్ని రంగాల్లో సంక్షేమం సాధ్యమవుతున్నదన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు బాబు, సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, ముస్లిం నాయకులు మన్సూర్ అలీ, ఇస్మాయిల్, పాష, ఖాజాపాష, సాధిక్, మైమొద్దిన్, రహమతుల్లా, సోయేల్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం మత పెద్దకు పండ్లు తినిపిస్తున్న ఎమ్మెల్యే

ముస్లింలకు ఇఫ్తార్ విందు

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలో రంజాన్ ఉపవాసాల సందర్భంగా ముస్లిం సోదరులకు గురువారం సాయంత్రం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గోపాల నవీన్‌రాజు ఇఫ్తార్ విందు ఇచ్చారు. హిందూ ముస్లింలు మత సామరస్యం కలిసి ఉండాలన్నారు. ముస్లిం పెద్దలు అబ్జల్, చోటు, సయ్యద్, యాకూబ్, ఆజం, బడే సాబ్, స్థానిక నాయకులు వేణు, రంజిత్, కుమారస్వామి, యాదగిరి పాల్గొన్నారు.

నల్లబెల్లి: రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం మండలంలోని రంగాపురంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కస్తోజు రాంమూర్తి, పాలెపు రవీందర్ రావు, రవి, కందకట్ల శ్రీహరి, జెట్టి వేణు, శనిగరం సందీప్, మజీద్ సదర్ సాబ్ అజ్మత్ అలీ, అల్లావుద్దీన్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి: సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు



వరంగల్(పర్వతగిరి): ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్



సంగెం: రంజాన్ కానుకలు అందజేస్తున్న ఎంపీపీ



ధర్మారంలో ఇఫ్తార్ విందు..

పాఠశాల వజ్రోత్సవ సన్నాహక సమావేశం



పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

సంగెం: సంగెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాల నిర్వహణపై సన్నాహక కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగెం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులందరికీ సమాచారం అందించి ప్రతి పూర్వ విద్యార్థిని వేడుకల్లో భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. పూర్వ విద్యార్థులంతా తమ వంతుగా సహాయ సహకారాలు అందించి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరహరి, బాబు, ఉమేందర్, సాంబయ్య, రమేష్, మల్లయ్య, సంపత్, కుమారస్వామి, రాజిరెడ్డి, మోహన్, రాజశేఖర్, ఉమాశంకర్, సురేష్, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌కు విరాళం అందజేత

ఖానాపురం: మండలంలోని రాగంపేటలో వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కన్నె రాజు రూ.5,516 సర్పంచ్ ఐలయ్యకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ కమిటీ బాధ్యులు జితేందర్, వినోద్ కుమార్, రాఘవులు, లింగయ్య, పరమేష్, రాజన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు అర్హులకు ఇవ్వాలి

చెన్నారావుపేట: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్‌రూం నిర్మాణానికి రూ.5లక్షల కేటాయించాలని సీపీఐ ఎంఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చంద్రన్న అన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రేషన్ కార్డు ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ బన్సిలాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కంటే ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చాక మరిచిపోయారని విమర్శించారు. పోటీ పడుతూ విద్యుత్, పెట్రోల్, డీజిల్ చార్జీలు, నిత్యవసర ధరలు పెంచి పేదలపై అధిక భారాన్ని మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిర్రా సూరి, అడ్డూరి రాజు, డివిజన్ నాయకులు కొడెం సారంగం, అలువాల నరేష్, ధార లింగయ్య, కత్తుల కొంరయ్య ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోళ్లపై అవగాహన

వర్ధన్నపేట: వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు గురువారం అవగాహన కల్పించారు. అవగాహన శిక్షణ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఏఓ రాంనర్సయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలులో జరుగుతున్న ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించాలో వివరించారు. తాలు, మాయిశ్చర్‌లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నియమిత పద్ధతిలో ధాన్యం కాంటాలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అప్పారావు

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

నెక్కొండ: మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ మహ్మద్ మహబూబ్‌పాషా ప్రారంభించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దకొర్పోలు – వెంకట్‌నాయక్ తండా, పెద్దకొర్పోలు– రేకుల తండాల వరకు సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేశారన్నారు. రూ. కోటి16 లక్షల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు తండావాసులు, రైతులకు ఎంతోగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకట్ తండా సర్పంచ్ దారావతు కల్పన, ఎంపీటీసీ కర్ర సుకన్య, ఉప సర్పంచులు ఇంద్రసేనారెడ్డి, రవి, మాజీ సర్పంచ్ మెండె పద్మ, వార్డు సభ్యులు కుమారస్వామి, అనిత, సజ్జన్, శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రాంచందర్, నాయకులు చెన్నారెడ్డి, రమేష్, మాలు, లింగు, భిక్షపతి పాల్గొన్నారు.

అవగాహన సదస్సు జయప్రదం చేయండి

వర్ధన్నపేట: వరంగల్ స్వేచ్ఛ జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 21న నగరంలోని రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కో ఆర్డినేటర్ రాచర్ల బాలరాజు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సులో విజ్ఞాన దర్శిని రాష్ట్ర కన్వీనర్ రమేష్, ప్రజా రచయిత్రుల వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, స్వేచ్ఛ జాక్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలోని రచయితలు ప్రజా కళాకారులు, మహిళలు, గిరిజన, ఆదివాసీలు, దళిత మైనార్టీలు, మేధావులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

భట్టి విక్రమార్క పాదయాత్రపై సమావేశం

వర్ధన్నపేట: ఈ నెల 24న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మండలంలో పాదయాత్ర చేపట్టనున్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ మండలంలోని బండౌతపురం, దివిటిపల్లి, రామవరం గ్రామాల్లో పర్యటించి గురువారం కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నమిండ్ల మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి పాదయాత్రను విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను నాయకులు పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఆయా గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించారు. మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గుంటి కుమారస్వామి, వర్ధన్నపేట టౌన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, దశరథం, అక్బర్, రాములు, సంపత్, సంపత్ పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న శ్రీనివాస్

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

చెన్నారావుపేట: రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని జల్లీ, అమీనాబాద్ క్లస్టర్ గ్రామాల్లో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ (నష్ట పరిహారం) చెక్కులను ఎమ్మెల్యే గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022 జనవరిలో నియోజకవర్గంలో కురిసిన వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టం తీవ్రతను సీఎం కేసీఆర్‌కు వివరించగా.. సీఎం ఆదేశాల మేరకు జిల్లా అధికారులు సర్వే చేసి అంచనా వేసిన విధంగా మొదటి సారిగా నర్సంపేట నియోజకవర్గంలో పరిహారం అందించడం జరుగుతుందన్నారు. జల్లీ క్లస్టర్‌లో 258 ఎకరాలు, 343 మంది బాధిత రైతులకు రూ.14 లక్షల విలువైన చెక్కులను అందించామన్నారు. అమీనాబాద్ క్లస్టర్‌లో 247 ఎకరాలకు 418 రైతులకు రూ.17 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. రైతులకు ఏ కష్టమొచ్చిన ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ విజేందర్, జెడ్పీటీసీ బానోతు పత్తినాయక్, సొసైటీ చైర్మన్లు ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మురహరి రవి పాల్గొన్నారు.

ఖానాపురం: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని ఖానాపురం, బుధరావుపేట, ధర్మారావుపేట క్లస్టర్ల పరిధిలోని 297మంది రైతులకు రూ.9.34లక్షల చెక్కులను గురువారం ఖానాపురంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో గత సంవత్సరం పంటలు భారీగా నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నర్సంపేట నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిహారం మంజూరు చేయించారన్నారు. ఎంపీటీసీలు కవిత, భారతి, సర్పంచ్‌లు ప్రవీణ్‌కుమార్, శాఖమూరి చిరంజీవి, ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు నాగరాణి, సంధ్య, సంతోష్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

పరిహారం రాలేదని రైతుల ఆగ్రహం

గత సంవత్సరం వడగండ్ల వానతో పంటలు తీవ్రంగా నష్టం జరిగింది. దీంతో వ్యవసాయ అధికారులు పంట నష్టపరిహారం సర్వే నిర్వహించి వివరాలు సేకరించారు. కాగా రైతులకు గురువారం చెక్కుల పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ వద్దకు మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన రైతులు కూడా వచ్చారు. తీరా అనేక మంది రైతుల పేర్లు లేకపోవడంతో ఏఈఓ సంధ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం కోసం వివరాలు తీసుకున్నప్పటికీ చెక్కులు రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలోని కొంత మందికి వచ్చి మిగతా వారికి రాకపోవడం సరికాదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులు రైతులకు సముదాయించారు.



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

ముస్లింలకు దుస్తుల పంపిణీ

బుధరావుపేటలో ముస్లింలకు ఎంపీపీ ప్రకాశ్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాస ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ చేశారు.

కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ శంకర్

వరంగల్(పర్వతగిరి): వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) పర్వతగిరి మండల అడహక్ కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నట్లు వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పాలెపాక శంకర్ తెలిపారు. ఈ మేరకు మండల కన్వీనర్‌గా చింతపట్ల వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లుగా సింగారపు రమ, ఎండీ యాకుబ్, నాగుల వీరస్వామి, ఈగ శ్రీనివాస్, అనపర్తి శంకర్, జాటోతు ఈశ్వర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. వికలాంగులకు రూ.6వేల పెన్షన్, జనాభా దామాషా ప్రకారం 4శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు 2016చట్టాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు పూసల మల్లికార్జున్, బొట్ల రాణి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



మంచినీటి సరఫరాపై చర్చిస్తున్న ప్రకాశ్

నల్లబెల్లి: ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ అన్నారు. మంచినీటి సరఫరాపై మండలంలోని కన్నారావుపేట రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీన్, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు విఫలం

గీసుకొండ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల కల్పనలో విఫలయమయ్యాయని, నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నాయని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం గీసుకొండ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన 'యూత్ జోడో.. బూత్ జోడో' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సర్కా రు పేపర్ లీకేజీతో ఉద్యోగాల కోసం కష్టపడి చదువుతున్న యువతను మోసం చేసిందన్నారు. యూత్ కాంగ్రెస్ నిరుద్యోగులకు అండగా ఉండి, వారికి న్యా యం జరిగేంత వరకు పోరాడుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ మార్పు తథ్యమని ధీమా వ్యక్తి చేశారు. పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ గుండాల క్రాంతి, జీవన్‌రెడ్డి, అభిలాష్, వినయ్ పాల్గొన్నారు.



గీసుకొండలో మాట్లాడుతున్న శ్రీనివాస్

బాధిత కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట: మండలంలోని తిమ్మరాయినిపహాడ్ శివారు చంద్రు తండాకు చెందిన నుంచావత్ రమేష్ ఇటీవల మరణించాడు. కాగా, మండల యువ నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి, 50కిలోల బియ్యం, రూ.3,000 ఆర్థిక సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో ఇలసరపు సురేష్, గుగులోతు కిరణ్, ధరావత్ రమేష్, బానోతు చక్రి, రాజి, భరత్, నరేష్, వాకిటి విక్రమ్, మూడు రమేష్, రాజు, రాజేందర్ ఉన్నారు.



సాయం అందజేస్తున్న కృష్ణచైతన్యరెడ్డి